5CTR1:5CTR1.qxd 8/4/2026 11:42 PM Page 1



తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## పుష్పయాగంతో మహాభారత ఉత్సవాలకు ముగింపు

తిరుపతిరూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త:





దుర్గసముద్రంలో శ్రీద్రౌపది ధర్మరాజులస్వామి ఆలయంలో నిర్వహించిన 44వ వార్షిక మహాభారత ఉత్సవాలు పుష్పయాగంతో ఘనంగా ముగిశాయి. ఆలయ ప్రాంగణం భక్తజనాలతో కళకళలాడగా సంప్రదాయబద్ధంగా చివరిరోజున కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి. ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఆలయ ధర్మకర్త మిట్టపల్లి ప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. అలత్తూరు దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో పుష్పయాగం భక్తిభావంతో జరిగింది. 12రోజుల పాటు మహా భారత ఘట్టాలు, నాట్య ప్రదర్శనలు, హరికథలు గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి.

## ఇస్కాన్ ఆలయ నిర్మాణానికి కలెక్టర్ స్థల పరిశీలన

కుప్పం, ఆగస్టు 4 ప్రభాతవార్త



కుప్పంలో ఇస్కాన్ అధ్వర్యంలో నిర్మించనున్న ఆలయ నిర్మాణంకు సంబంధించి మంగళవారం జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ స్థలాలు పరిశీలించారు. మండలంలోని పిబి నత్తం, మున్సిపల్ పరిధి బేవనపల్లి రెవెన్యూ గ్రామాల్లో ఆలయ నిర్మాణంకు ప్రతిపాదించిన భూములను జిల్లా కలెక్టర్ కడ పి.డి. వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, సిఎం పిఎ శ్రీకాంత్, ఇస్కాన్ ప్రతినిధులతో కలసి పరిశీలించారు. ఆలయ నిర్మాణంకు అనువైన పరిస్థితులు, భూవిస్తీర్ణం, ఆలయంకు వచ్చే మార్గాలు, అందుబాటులో ఉన్న మౌలిక వసతులను పరిశీలించారు. నిబంధనల మేరకు ఆలయ నిర్మాణంకు సంబంధించిన ప్రతిపాదనలపై తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో తహాశీల్దార్ రమేష్‌బాబు, టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్ పాల్గొన్నారు.



## బంగారు హంసపై షణ్ముఖుని దివ్యదర్శనం

శ్రీకాళహస్తి, ఆగస్టు 7 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలోనూ, అనుబంధంగా నిర్వహిస్తున్న కుమారస్వామి ఆలయంలో జరుగుతున్న ఆడికృత్తిక మహోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం వల్లిదేవ సేన సమేతుడైన సుబ్రమణ్యం స్వామి షణ్ముఖుడుగా భక్తులకు తన దివ్యతేజస్సుతో దర్శనమిచ్చారు. ఆలయంలోని అలంకార మండపంలో రాజేష్ గురుకుల్ స్వామి అమ్మవార్లను ఆకట్టుకునే విధంగా ముస్తాబు చేశారు. ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ కె వి సాగర్‌బాబు వారి సహాచర సభ్యులు హారతులందుకున్నారు. అక్కడ నుంచి ఆలయంలో ప్రదర్శనలు జరిపి బోయిలు మోసుకుంటూ శివయ్య గోపురం, రాజగోపురం గుండా వాహనాల మండపం వద్దకు తీసుకొచ్చారు. ఇక్కడ బంగారు హంసవాహనంపై ప్రతిష్టించి పురవీధుల్లో ఊరేగింపు జరిపారు. స్వామివారి గ్రామోత్సవం తేరువీధి, నెహ్రూవీధి, సినిమావీధి, బాబూ అగ్రహారం, నగరి వీధి, బజారువీధుల మీదుగా సాగింది. పలువురు భక్తులు దర్శించుకున్నారు. నాలుగుమాడా వీధుల్లోని ప్రజలు మొక్కులు తీర్చుకున్నారు. బంగారు హంస వాహనంపై స్వామి అమ్మవార్ల శోభకు అలంకారం ఎంతో తోడైంది. ఉత్సవంతో పాటు ఆలయ ఇన్స్‌పెక్టర్ సుదర్శనం నాయుడు, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్ దఫేదార్లు పర్యవేక్షించారు. ఉత్సవానికి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్‌ను ఎఎస్ఐ రియాజ్ వారి సిబ్బంది పర్యవేక్షించారు.

## రావణాసుర వాహనంపై కుమారస్వామి



శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయంగా విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆలయంలో జరుగుతున్న ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి శ్రీవల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఉత్సవ మూర్తులకు శ్రీకాళహస్తీశ్వరాలయంలో సరా ్వంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు జరిపి హారతులిచ్చారు. అనంతరం స్వామివారిని రావణాసుర వాహనంపై కొలువుదీర్చి పురవీధుల్లో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఉత్సవాన్ని ఆలయ ధర్మకర్తల మండలి, అధికారులు హారతులిచ్చి ప్రారంభించారు. ఉత్సవం తేరువీధి నుంచి నెహ్రూవీధి, బాబూ అగ్రహారం, నగరి వీధి, బజారువీధుల్లో ఉత్సవం సాగింది, ఉత్సవంతో పాటు ఆలయ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్ వారి సహాచరులు పాల్గొన్నారు.

శ్రీసుబ్రమణ్యస్వామి ఆలయంలో

## ధ్వజారోహణం

కార్వేటినగరం, ఆగస్టు 4 ప్రభాతవార్త:



కార్వేటినగరం స్కంధపుష్కరిణి సమీపంలో కొమరగిరి గుట్టపై వెలసియున్న శ్రీవళ్ళీ దేవసేన సమేత శ్రీసుబ్రమణ్యస్వామి ఆడ ి కృత్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం వైభవంగా ధ్వజారోహణం కార్యక్రమం జరిగింది. తెల్లవారిజామున అంకురార్పణ కార్యక్రమం నిర్వహిం చారు. ఆలయంలో గణపతిహోమం జరిపారు. అర్చకులతో స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. ఆలయంలో 18 అడుగుల మహాశక్తి వేల్ ప్రతిష్టాపన మహోత్సవం జరిపారు. ఆలయంలో ప్రత్యే కంగా షష్టిపూజా కార్యక్రమం జరిగింది. శ్రీవళ్ళీ దేవసేన సమేత శ్రీసుబ్రమణ్య స్వామి వార్లను పట్టువస్త్రాలు, ఆభరణాలు, పువ్వులతో చక్కగా ఆలంకరించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. విద్యుద్దీపాలతో అలంకరించచి కటౌట్‌లు ఏర్పాటు చేశారు. స్కంధపుష్కరిణిలో తెప్పోత్సవాన్ని సిద్దం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఇఓ యం.కృష్ణానాయక్, ఆలయ ఛైర్మన్ రామిశెట్టిరాజశేఖర్, కమిటీసభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

## ఎక్స్ ప్రెస్ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

**ఇద్దరు మహిళలు మృతి**
**టైర్ పంచర్‌తో అదుపు తప్పిన కారు**
**కర్ణాటక కుటుంబంలో విషాదం**





వి.కోట, ఆగస్టు 4 ప్రభాతవార్త:

వి.కోట మండలం రామాపురం వద్ద జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలు దుర్మరణం చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. కర్ణాటక నుండి తిరుపతికి వెళుతున్న కుటుంబం ప్రయాణిస్తున్న కారు రామాపురం ఎక్స్‌ప్రెస్ హైవే వద్దకు రాగానే టైర్ పంచరవడంతో అదుపు తప్పి పల్టీలు కొట్టిందని సమాచారం. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ఒక మహిళ మృతి చెందగా, ఆసుపత్రికి తరలిస్తుండగా మరో మహిళ మృతి చెంది. మృతులు తిరుపతికి చెందిన గౌతమి, మానస గా గుర్తించారు. భర్త అనిల్ భార్య, భార్య చెల్లెలు, ఇద్దరు స్నేహితులు కలిసి వెళుతున్న కుటుంబమని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో భర్తతో పాటు ఇద్దరు స్నేహితులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. అనిల్ తో పాటు మరో ఇద్దరికి తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ షేక్ షావలి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. టైర్ పంచరవడమే ప్రమాదానికి కారణమని ప్రాథమిక విచారణలో తేలిందని పోలీసులు వెల్లడించారు.

బియ్యం ధరలను అదుపు చేయటానికే

## సన్నబియ్యం సరఫరా

**ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి**



తొట్టంబేడు, ఆగస్టు 4 ప్రభాతవార్త

మార్కెట్లో రోజు రోజుకు పెరుగుతున్న బియ్యంధరలను అదుపు చేయటానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి వివరించారు. మంగళవారం తొట్టంబేడు మండలంలోని సుబ్రమణ్యేశ్వర రైస్ మిల్లు వద్ద పంపిణిని ఆయన ప్రారంభించారు. ఆర్‌డిఓ భాను ప్రకాష్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పంపిణి కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా సుధీర్‌రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని 20 కేంద్రాలను ఏర్పాటు చేసి నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఊరట కల్పించుటకు మేలురకం బియ్యాన్ని అందిస్తున్నట్లు ఎంఎల్‌ఏ వివరించారు. ఈ ప్రత్యేక కౌంటర్లలో బిపిటి స్టిం బియ్యం కిలో 52రూపాయలకే అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజానాయుడు, మాజీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గాలి చలపతినాయుడు, జడ్‌పిటిసివెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్, మార్కెటింగ్ కమిటి ఛైర్మెన్ రంగినేని చెంచయ్యానాయుడు తహసిల్దార్ భారతి, 9 బూతుల ఇంచార్జ్ లెక్కల మురళి నాయుడు, కొండలి రమేష్, ప్రతాప్ రెడ్డి, చిల్లకూరుమని మహిళా మండలి అధ్యక్షురాలు రమాదేవి, వీఆర్వో భాగ్యశ్రీ, పవన్ తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

పిల్లల చదువుల పట్ల

## తల్లిదండ్రులు దృష్టి సారించాలి

**-జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్**



ఐరాల, ఆగస్టు 4 ప్రభాతవార్త:

పిల్లల చదువుల పట్ల తల్లిదండ్రులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. మండలంలోని మొరంపల్లె గ్రామంలో సుమారు 20 ఏళ్ళ క్రితం రద్దు చేసిన ప్రాథమిక పాఠశాలను విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ చొరవ తీసుకుని విద్యాశఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్ళి పాఠశాల పున:ప్రారంభానికి చర్యలు చేపట్టారు. ఈమేరకు మంగళవారం ఈపాఠశాలను ఎమ్మెల్యే మురళీమోహన్‌తో కలసి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల పట్ల పాఠశాలలో ఉపాధ్యాయులది బాధ్యతని, అలాగే ఇంటి వద్ద తల్లిదండ్రులదే బాధ్యతని తెలిపారు. ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ మొరంపల్లె బిసీ కాలనీకి చెందిన అనేక కుటుంబాలు జీవనోపాధికోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి జీవిస్తున్నప్పటికి వారిపిల్లలు విద్యకోసం ప్రతి రోజూ దూర ప్రాంతాలకు వెళ్ళాల్సి రావడం బాధాకర మన్నారు. ఇకపై గ్రామంలోనే పాఠశాల అందుబాటులో కి రావడంతో చిన్నారులు సౌకర్యవంతంగా విద్యను అభ్యసించే అవకాశం కలిగిందన్నారు. డీఈఓ లక్ష్మీనారాయణ, ఎస్ఎస్ఏ పీఓ వెంకట రమణ, తహశీల్దార్ రామకృష్ణ, ఎంఈఓల రుషే ంద్రబాబు, భానుప్రసాద్, ఎంపీడీఓ చంద్రశేఖర్‌రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు హరిబాబునాయుడు, మాజీ అధ్యక్షుడు గిరిధర్‌బాబు, కాణిపాకం ట్రస్ట్ బోర్డు సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జెండా పండుగకు పక్కా ఏర్పాట్లు

**- జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్**



చిత్తూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరిలో స్వాతంత్ర్య స్ఫూర్తి ఉట్టిపడేలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడానికి జిల్లా పోలీసు శిక్షణా మైదానంలో పక్కా ఏర్పాట్లు చేపట్టి పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్ అధికారులను ఆదేశించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ముందస్తు నిర్వహణ ఏర్పాట్లపై మంగళవారం డిఆర్ఓ మోహన్‌కుమార్ తన ఛాంబర్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ నిర్వహన ఏర్పాటకు సంబంధించి వివిధ శాఖలకు అప్పగించిన విధులను ఎలాంటి లోపాలు లేకుండా పక్కాగా, సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. అలాగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రజలందరినీ ఆకట్టుకునేలా ఆకర్షనీయమైన శకటాలు, అలాగే ప్రభుత్వ ప్రగతిని స్పష్టంగా చాటిచెప్పేలా వివిధ స్టాళ్ళను, దేశభక్తి ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. అలాగే వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందిని గుర్తించి ఈ నెల 10వ తేదీన డిఆర్ఓ కార్యాలయంలో వివిధ శాఖల్లో ప్రతిభకనబరచిన జాబితా సిద్దం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడ్మిన్ ఎఎస్పీ సయ్యద్ మహబూబ్‌భాషా, చిత్తూరు అర్డీఓ శ్రీనివాసులు నాయుడు, డ్వామా పిడి రవికుమార్‌నాయుడు, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్‌రావు, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటప్రసాద్, సెరికల్చర్ అధికారి వాణి, హౌసింగ్ అధికారి సుబ్రమణ్యం, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తగ్గిన చెరకు సాగు

**- లోకసభలో ఎంపీ గురుమూర్తి**

వెంకటగిరి, ఆగస్టు 4, ప్రభాతవార్త

జిల్లాలో చెరకు సాగు విస్తీర్ణం, ఉత్పత్తి క్రమంగా తగ్గిపోతున్న నేపథ్యంలో ఎంపీ గురుమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించి కారణాలు, రైతులకు అందిస్తున్న సహాయం, చెరకు పరిశ్రమ పునరుద్ధరణకు తీసుకుంటున్న చర్యలపై ఎంపీ లోక్‌సభలో ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారీగా చెరకు సాగు విస్తీర్ణం, ఉత్పత్తి, దిగుబడి వివరాలను కేంద్రం సభకు సమర్పించింది. తిరుపతి జిల్లాలో చెరకు సాగు, ఉత్పత్తి తగ్గుముఖం పట్టినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయని పేర్కొన్నారు. చెరకు ఉత్పత్తి పెంపు, సాగు పునరుద్ధరణ కోసం కేంద్ర ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఐసీఏఆర్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు అనువైన అధిక దిగుబడి, వ్యాధి నిరోధక లక్షణాలు కలిగిన సిఓ 09004 చెరకు రకాన్ని విడుదలకు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. జాతీయ ఆహార భద్రత మరియు పోషకాహార మిషన్ ద్వారా రైతులకు శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం, ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహిస్తూ చెరకు ఉత్పాదకత పెంచేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ ఉపమిషన్ కింద ఆంధ్రప్రదేశ్‌కు 2014-15 నుంచి 2026-27 వరకు రూ.955.28 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ నిధులతో వ్యవసాయ యంత్రాలను సబ్సిడీపై పంపిణీ చేయడంతో పాటు, కస్టమ్ హైరింగ్ సెంటర్లు, హైటెక్ హబ్‌లు, ఫార్మ్ మెషినరీ బ్యాంకులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పర్ డ్రాప్ మోర్ క్రాప్ పథకం ద్వారా డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సేద్యాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. చిన్న, సన్నకారు రైతులకు యూనిట్ ఖర్చులో 55 శాతం, ఇతర రైతులకు 45 శాతం వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు. ప్రతి పంట సీజన్‌కు చెరకు ఫెయిర్ అండ్ రిమ్యునరేటివ్ ప్రైస్ ను కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుందని, ఆ ధర కంటే తక్కువకు చెరకు కొనుగోలు చేసే అవకాశం చక్కెర కర్మాగారాలకు లేదని మంత్రి స్పష్టం చేశారు.

## 5 కిలోల బియ్యం కోసం 2 కిలోమీటర్లు వృద్ధుడు నడక..



పాలసముద్రం, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండలంలోని చౌక దుకాణం నెంబరు 10కి సంబంధించి గత రెండు సంవత్సరాలుగా ఎప్పుడు ఎవరు బియ్యం వేస్తారో అధికారులు వేస్తారా లేక డీలర్లు వేస్తారా తెలియని అయోమయ పరిస్థితిలో కార్డుదారులు వేసి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటివరకు సుమారు ఐదు ఆరు మంది డీలర్లు మారి ఉంటారు. కానీ ఉన్న డీలర్ ఏ సమయానికి వస్తాడు ఎప్పుడు బియ్యం వేస్తాడు తెలియక ప్రజలు గంటలు తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 60 సంవత్సరాల దాటిన వృద్ధులకు ఇంటి వద్దకే నిత్యవసర సరుకులు అందించాలని సూచించింది. ఈ నియమ నిబంధనలను అధికారులు, డీలర్ పాటించడం లేదు. ఇందులో భాగంగా ఎస్‌బిఆర్‌పురం గ్రామానికి చెందిన 75 సంవత్సరాల వృద్ధుడు మంగళవారం నడవలేని స్థితిలో కేవలం 5 కిలోల బియ్యం కోసం తీవ్ర ఎండలో నడవడం స్థానికంగా చర్చనీయాంశమైనది. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారుల తమకేమీ సంబంధం లేనట్టు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు. సుమారు 75 సంవత్సరాల వృద్ధుడు ఇంత దూరం నడిచి వెళ్లి బియ్యం తీసుకురావాల్సి వచ్చిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక "సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా అవి సక్రమంగా ప్రజలకు అందుతుందో లేదో చూడాల్సిన బాధ్యత అధికారులది. ఈ ఘటనపై జిల్లాస్థాయి ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## విద్యార్థి సమస్యలపై నేడు విద్యాసంస్థల బంద్

**ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలి**
**అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలి : ఏబీవీపీ**

తిరుపతి విద్య ఆగస్టు 4 ప్రభాత వార్త

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పూర్తిగా విస్మరించిందని ఆరోపిస్తూ జిల్లా వ్యాప్తంగా బుధవారం జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలల బంద్‌కు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పిలుపునిచ్చింది. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేసి విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని డిమాండ్ చేసింది. విద్యాసంస్థల్లో తాగునీరు, మరుగుదొడ్లు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు వంటి కనీస మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం విఫలమైందని ఏబీవీపీ ఎస్వీయూ అధ్యక్షుడు కే. చెన్నకేశవులు విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఈ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని ఆయన కోరారు. విద్యార్థుల హక్కుల సాధన కోసం చేపట్టిన ఈ బంద్‌కు జిల్లా వ్యాప్తంగా ఉన్న జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు, యాజమాన్యాలు సంఘీభావం తెలుపుతూ సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## శ్రీవల్లీదేవసేన సుబ్రమణ్య స్వామి ఆలయంలో ఆడికృత్తిక ఉత్సవాలు ప్రారంభం



గుడుపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త

కోరిన భక్తుల కోర్కెలు తీర్చుతూ భక్తుల కొంగుబంగారంగా మారారు గుడివంక శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యస్వామివారు. ఏటా ఆడీకృత్తిక ఉత్సవాలను ఇక్కడ ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. కుప్పం నియోజక వర్గంలోని గుడుపల్లి మండలం పెద్దగొల్లపల్లి గ్రామ సమీపంలోని పచ్చని చెట్లమధ్య పచ్చిమ దారావాహిణిగా వేపమాను కొండపై పచ్చటి ప్రకృతి అందాల మధ్య ఈ ఆలయం వెలసింది. పచ్చిమ ధారావాహిణి గా పేరుగాంచిన శ్రీ వల్లీ దేవసేన సమ్మేత శ్రీ సుబ్రమణ్యస్వామి కోరిన



### భక్తులకోసం విస్తృత ఏర్పాట్లు

భక్తుల కోర్కెలు తీరుస్తాడని ఈపచ్చిమ ధారావాహిణిలో స్నానమాచరించి స్వామి వారిని ధర్శించుకుంటే భక్తుల కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం, ఆడికృత్తిక ఉరస్కరించుకుని ఏటా మొక్కులు కలిగిన భక్తులుస్వామి వారికి వివిధ రూపాలతో, వివిధ ప్రధర్శనలతో తమ మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితి వీపుకు, నోట్లో శూలాలు గుచ్చుకోవడం భారీ క్రెన్‌లకు కొక్కీలతో వేలాడుతూ విన్యాసాలు చేస్తూ భక్తులు తమ భక్తిని ప్రధర్శించడం జరుగుతుంది. గుడివంక శ్రీసుబ్రమణ్యస్వామి ఉత్సవాలు అంటేనే కర్నాటక, తమిళనాడు, ఆంధ్ర రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలనుండి భక్తులు ఇక్కడకు పోటెత్తుతారు. ఆడీకృత్తిక రోజు లక్షలాది మంది భక్తులు స్వామి వారిని ధర్శించుకుని కానుకలు సమర్పిస్తారు. ఉత్సవాలు ఈనెల 2 నుండి 8వ తేది వరకు జరుగుతాయని తెలిపారు. 7.8.26 శుక్రవారం ఆడీకృత్తిక కావళ్ల చెల్లిస్తారని ఆలయ కమిటీ తెలిపారు. 4.8.26 మంగళవారం స్వామివారి కళ్యానోత్సవం వైభవంగా నిర్వహించారు.

